***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : మార్చి 4, 2016
విజయవాడ

## ఆశా వర్కర్లపై ప్రభుత్వ నిర్భంధం దుర్మార్గం

న్యాయమైన సమస్యల పరిష్కరించాలని కోరుతున్న ఆశా వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్భంధం ప్రయోగించడాన్ని పది వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

రాష్ట్రంలో 38,188 మంది ఆశా వర్కర్లు పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నారు. వీరితో ప్రభుత్వం అనేక పనులు చేయించుకుంటున్నా వేతనాలు మాత్రం చెల్లించడం లేదు. ఒక్కొక్కరికి రూ. 10 నుండి 15 వేలు బకాయిలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాలు కేంద్రప్రభుత్వం ప్రకటించిన వేతనాలతో పాటు గౌరవ వేతనాలు కూడా ఇస్తున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వారికి కనీస వేతనాలు చెల్లించడం లేదు. గత్యంతరం లేని పరిస్థితులలో ఆశా వర్కర్లు తమ వేతన బకాయిలు తీర్చాలని, కనీస వేతనాలు ఇవ్వాలని తదితర న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఛలో విజయవాడకు పూనుకున్నారు.

ఛలో విజయవాడకు బయలు దేరిన వారిపై తీవ్ర నిర్భంధాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించింది. విజయవాడ ధర్నాలో పాల్గొన్న వారిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని సర్క్యులర్ జారీ చేశారు. అంతటితో ఆగకుండా నిన్న అర్ధరాత్రి నుండి రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ఆశా వర్కర్లను విజయవాడ రాకుండా అరెస్టులు చేశారు. ఈ రోజు విజయవాడలో శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న ఆశా వర్కర్లను నగరంలో వివిధ ప్రాంతాల్లో 1,200 మందిని అరెస్టు చేసి చుట్టు ప్రక్కల పోలీస్ స్టేషన్లకు తరలించారు. వారికి మద్ధతు పలికిన ఎమ్.వి.ఎస్.శర్మ, డా॥ ఎం.గేయానంద్‌లను ఎమ్మెల్సీలని కూడా చూడకుండా అరెస్టులు చేయడం అన్యాయం. నగర ఎసిపి రామకృష్ణ దురుసుగా ప్రవర్తిస్తూ ఎమ్మెల్సీ యం.వి.ఎస్.శర్మను మెడ పట్టి తోసివేశారు. సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్.పుణ్యవతి, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి, సిఐటియు నాయకులు కె.సుబ్బరావమ్మ, బేబీ రాణి తదితరులను, వందలాది ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టులు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ ఉద్యమాలపై తీవ్ర నిర్భందాన్ని ప్రయోగిస్తున్నది. దీన్ని ప్రజాతంత్రవాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని, ఆశావర్కర్లతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము.

| | | |
|---|---|---|
| **పి.మధు**<br>సిపిఐ(యం) | **కె.రామకృష్ణ**<br>సిపిఐ | **వై.సాంబశివరావు**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **గుర్రం విజయకుమార్**<br>సిపిఐ(యంఎల్) | **యం.వెంకటరెడ్డి**<br>యంసిపిఐ(యు) | **ఎన్.మూర్తి**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **చిట్టిపాటి వెంకటేశ్వర్లు**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **బి.ఎస్ అమర్ నాథ్**<br>యస్‌యుసిఐ(సి) | **పి.వి.సుందరరామరాజు**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **జానకి రాములు**<br>ఆర్‌యస్‌పి |